


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 208 | మంగళవారం 20 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

### - స్వాగతం పలికిన ప్రధాని మోడీ



2లో



## పరువునష్టం కేసులో విచారణకు రాహుల్ గాంధీ గైర్హాజరు

2లో

## బీజేపీ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఎన్నిక

### నేడు ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన నామినేషన్ ప్రక్రియలో నబిన్ మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు.

- మిగతా 2లో..




## ప్రజలకు అసౌకర్యం కల్పించవద్దు

### - బెంగాల్ 'సర్'పై ఈసీకి సుప్రీం ఆదేశాలు



2లో

## ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ హబ్...

- బ్యూలర్ గ్రూప్‌కు మంత్రి లోకేశ్ ప్రతిపాదన
- ఏపీకి పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన
- ఫుడ్ ప్రాసెసింగ్ దిగ్గజం బ్యూలర్ గ్రూప్‌తో, ఆటోమోటివ్ సంస్థ ఎవోతో కీలక సమావేశాలు
- ఏపీలో ఫుడ్ టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- హైడ్రోజన్ వాహనాల పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఎవో సంస్థకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన బ్యూలర్ ఇండియా ఛైర్మన్



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎన్నారైలు ఎదగాలి



- ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం చేయండి
- ఎన్నారైలకు చంద్రబాబు పిలుపు
- జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరాతో సీఎం చంద్రబాబు భేటీ
- ఎన్నారైల కోసం రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- విదేశీ విద్య అభ్యసించేవారికి ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తామని హామీ
- ఏపీకి భారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని వెల్లడి

**అమరావతి- సూర్య వాస్తవం :**

ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని, అప్పుడే తెలుగు జాతి సంపూర్ణంగా అభివృద్ధి చెందినట్లు తాను భావిస్తానని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆకాంక్షించారు. దావోస్ పర్యటనలో భాగంగా తొలిరోజు జ్యూరిచ్?లో ఏర్పాటు చేసిన తెలుగు డయా స్పోరా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 20 దేశాల నుంచి కుటుంబాలతో సహా హాజరైన ప్రవాసాంధ్రులతో ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు దావోస్‌కు వస్తే భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడి వాతావరణం చూస్తుంటే విజయవాడలోనో, తిరుపతిలోనో ఉన్నట్లు అనిపిస్తోంది. ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది" అని అన్నారు. ప్రపంచంలోని 195 దేశాల్లో తెలుగువారు ఉన్నారని, 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

**ఎన్నార్టీల కోసం రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్**

ప్రవాసాంధ్రులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, ఒకరు ఉద్యోగం చేస్తూ మరొకరు వ్యాపారం ప్రారంభించండి. 'ఒన్ ఫ్యామిలీ-ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనేది మన విధానం. ఏపీలో వ్యాపారాలకు అపార అవకాశాలున్నాయి" అని సూచించారు. ఎన్నార్టీలను ప్రోత్సహించేందుకు రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్?ను ఏర్పాటు చేస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అవసరమైన మార్గనిర్దేశం చేస్తామని హామీ ఇచ్చారు.

"గతంలో నేను విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది విమర్శించారు. కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది, అని ధీమా వ్యక్తం చేశారు. లోకేశ్, రామ్మోహన్ నాయుడు వంటి యువతకు ప్రభుత్వంలో, పార్టీలో ప్రాధాన్యత

- మిగతా 2లో..

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

### - మేడారంలో మొక్కులు చెల్లించిన ముఖ్యమంత్రి



**వరంగల్ - సూర్య వాస్తవం :**

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటు తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్?రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు.

అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్‌లో

- మిగతా 2లో..




## సమానత్వం.. మానవత్వం.. విలువలను సమాజానికి అందించిన మహనీయుడు యోగి వేమన

- మంత్రి సవితమ్మ
- మహోన్నతమైన వ్యక్తి యోగివేమన : ఎమ్మెల్యే కందికుంట
- ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్యవాస్తవం:**

విశ్వ కవి, ప్రజాకవి యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మాన వత్వం వంటి విలువలను సమాజానికి అందించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు సవితమ్మ తెలిపారు.

- మిగతా 7లో..

# సంపాదకీయం

## హిందూ పండుగలూ కలుషితం!



తెలుగు నేలపై ఆధ్యాత్మికత పేరుతో ఒక వింతైన ధోరణి కొనసాగుతోంది. దశాబ్దాలుగా సాగుతున్న మత మార్పిళ్లు ఇప్పుడు సరికొత్త వేషధారణను అద్దుకున్నాయి. ఒకప్పుడు నిశ్శబ్దంగా సాగే ఈ ప్రక్రియ, ఇప్పుడు అచ్చంగా హిందూ ధర్మంలోని ఆచారాలను కాపీ చేస్తూ సాగుతుండటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. అటు క్రైస్తవం తన మూలాలను వదులుకుంటోందా, లేక ఇటు హిందూ సంప్రదాయాలను తనలో కలిపేసుకుని భ్రమకు గురి చేస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మత ప్రచారం కోసం హిందూ ధర్మ మూలాలను వాడుకోవడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.సాధారణంగా ఏ మతానికైనా కొన్ని ప్రత్యేక గుర్తులు, ఆచారాలు ఉంటాయి. కానీ ప్రస్తుతం క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో అభిషేకాలు చేయడం, కుంకుమలు దిద్దడం, వ్రతాలు నిర్వహించడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. అంతటితో ఆగక, అయ్యప్ప స్వామి మాల లాగా ప్రత్యేక దీక్షలు పట్టడం, సంక్రాంతి పండుగ వేళ ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి హరిదాసుల వేషధారణతో వేడుకలు జరపడం వంటివి సాధారణమయ్యాయి. ఇది ఆయా మతాల సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధమైనప్పటికీ, ప్రజలను ఆకర్షించడానికి ఇదొక వ్యూహంగా మారుతుండటం ఆందోళనకరం. బలవంతపు మత మార్పిళ్లు ఒక ఎత్తు అయితే, ఇటువంటి సంకరణం ద్వారా సామాన్య ప్రజలను గందరగోళానికి గురి చేయడం మరో ఎత్తు. ఎవరి మతాన్ని వారు ఇష్టపూర్వకగా అనుసరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ, ఒక మతంలోని గుర్తులను మరో మతం అరువు తెచ్చుకుని, తమ ఉనికిని కప్పిపుచ్చుకుంటూ మార్పిడిలను ప్రోత్సహించడం అనైతికమే. ఇది కేవలం ఆధ్యాత్మిక అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో సామాజిక అస్థిరతకు, సాంస్కృతిక విధ్వంసానికి దారితీసే ప్రమాదం ఉంది. ఓ రకంగా ఇది హిందూత్వంపై జరుగుతున్న దాడే అనుకోవచ్చు.ప్రజల నమ్మకాలను గౌరవించడం అంటే వారి మూలాలను చెరిపివేయడం కాదు. మతం మారిన వ్యక్తి తన పాత సంప్రదాయాలను వదులుకోలేకపోతే అది మానసిక స్థితిని ప్రతిబింబిస్తుంది, కానీ వ్యవస్థాకృతంగా పాస్టర్లు ఇలాంటి ప్రయోగాలు చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందన్న విమర్శలు వస్తున్నాయి. మేడ్చల్ జిల్లాలోని నాగారంలో ఉన్న జ్యోతి డీ అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ ను పరిశీలిస్తే.. ఇక్కడ చుట్టూ జనావాసాలు, మధ్యలో ఓ బూత్ బంగ్లాలాంటి భవనం.. చుట్టూ వ్యూకటర్స్.. ఈ భవనంలో ఏం జరుగుతుందో.. ఎవరికీ తెలిసే అవకాశం లేదు. కానీ ఇక్కడ సుమారు 40 మందికి పైగా మద్యానికి బానిసలైన వారికి చికిత్స జరుగుతోంది.

చికిత్స అనేకంటే.. అక్రమ నిర్బంధం అని చెప్పాలి. మద్యానికి బానిసైన వ్యక్తిని అమాంతం నిర్బంధించి తీసుకువెళ్లడం ఇల్లీగల్ డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో ఒక పార్టు మాత్రమే. దీని కోసం ఆవారా.. గూండా గ్యాంగ్ లను ఉపయోగిస్తారు. చికిత్సలు అందించాలంటే వైద్య నిపుణులు, సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులను నియమించాలి. ఒకరిద్దర్ని పెట్టుకొని మిగితా వారిని అర్హతలే లేకున్నా నడిపిస్తున్నారు. బాధితుల నుంచి ఒక్కో సెషన్ రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు.మద్యానికి బానిసైన వినాయక్ నగర్ కు చెందిన కృష్ణ (52)ను రెండు నెలల జ్యోతి డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స కోసం చేర్పిస్తే.. అందులో వంట మనిషి కయ్యుం ఆదివారం కృష్ణ పై విచక్షణారహితంగా దాడి చేసి చంపేయడం కలకలం రేపింది. తాగుడు మాన్పించే ఈ కేంద్రంలో వంట మనిషి కయ్యుం మద్యం తాగి వచ్చి ఆ మత్తులో చికిత్స పొందుతున్న బాధితులను కొడుతుంటారని వారు వాపోతున్నారు. బాధిత కుటుంబాల నుంచి రూ. లక్షల్లో ఫీజు వసూలు చేసి చిత్రహింసలకు గురి చేయడం.. ఇలాంటి కేంద్రాలు ఏపీ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నాయో.. వైద్య ఆరోగ్యశాఖ వద్ద సమాచారం లేకపోవడం గమనార్హం.ఆల్కహాల్, మత్తుకు బానిసలైన వారి వల్ల వారికే కాదు.. కుటుంబానికి.. సమాజానికి కూడా నష్టం జరుగుతోంది. అసాంఘిక శక్తులుగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుకే ఇలాంటి వారిని మత్తు నుంచి బయటకు తీసుకువచ్చేందుకు.. డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ సెంటర్లలో వీరికి ట్రీట్మెంట్ చేస్తారు. అయితే మత్తుకు బానిసైన వారిని ఒక్కసారిగా ఆ అలవాటు నుంచి దూరం చేస్తే.. మానసిక సమస్యలకు దారి తీస్తుంది. కాళ్లు, చేతులు, వణుకుతుండడం.. ప్రేలాపనలు.. పిచ్చిగా ప్రవర్తించడం వంటివి చేస్తుంటారు. వీరికి తొలుత డీటాక్సిఫికేషన్ చికిత్స అందించాలి.

యాంటి క్రేవింగ్ మందులు అందిస్తూ.. కౌన్సిలింగ్, మోటివేషన్ థెరపీ అందించాలి.డీ అడిక్షన్ రీహాబిలిటేషన్ కేంద్రాల్లో చికిత్స పేరుతో బలవంతంగా మత మార్పిడిలకు పాల్పడుతున్నారని జ్యోతి సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఓ మతానికి చెందిన గ్రంథం చదవాలని, ఆ మతానికి చెందిన పాటలు పాడాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. ఒకవేళ డైలీ గ్రంథం, పాటలు పాడని వారి పై అకారణంగా దాడులు చేస్తుంటారని, భోజనం కూడా పెట్టరని వారు పేర్కొంటున్నారుఆధ్యాత్మికత అనేది ఆత్మకు శాంతిని ఇవ్వాలి కానీ, ఇలాంటి వింత పోకడలతో సమాజంలో విభజన తీసుకురాకూడదు. ఇప్పటికైనా మేధావులు, మత పెద్దలు దీనిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. అసలైన భక్తికి, ఆకర్షించే ప్రలోభాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించకపోతే మన సంస్కృతి మసకబారే ప్రమాదం ఉంది.

# టీడీపీలో ఏం జరుగుతోంది...

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. కానీ ఆయన శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారు కానీ ఎమ్మెల్యేలు మాత్రం గుర్తించడం లేదు. ఎక్కువ మంది శాసనసభ్యులు తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ హెచ్చరికలు చేస్తున్నప్పటికీ వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు నిజంగా దోపిడీకి దిగుతున్నారన్న విమర్శలు సొంత పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాన మీడియా ద్వారా వచ్చే విమర్శలు.. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వస్తు న్నాయి. ఇటీవల మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన నివేదిక మేరకు దాదాపు 48 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, ప్రభుత్వ కార్యక్రమా ల్లోనూ పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే వారిని చంద్రబాబు హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చిన ప్పటికీ ఎమ్మెల్యే పనితీరు మాత్రం గాడిన పడలేదన్నది వాస్తవం. ఎందుకంటే ప్రతి పనికీ పర్సంటేజీలు. ప్రతి కార్యక్రమంలో అవినీతి. సొంత పార్టీ నేతలను కూడా వారు వదలకుండా దోపిడీకి తెరతీస్తున్నారన్న విమర్శలు న్నాయి. చంద్రబాబు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల, లోకేశ్ ఎలాంటి



చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఎమ్మెల్యేలు కొందరు నిర్భీతిగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం పార్టీలోనే జరుగుతుంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య తలెత్తిన వివాదంలోనూ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కొలికపూడి శ్రీనివాసరావు ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయినా సరే ఆయనను పిలిచి మందలించిన సందర్భం లేదు. అలాగే అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్ ప్రసాద్ విషయంలో కానీ, ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అయినా పార్టీ నాయకత్వం పట్టించు కోవడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరుతో పార్టీ బాగా డ్యామేజీ అయింది. ఇక రానున్న కాలంలో ఇలాంటి మెతక వైఖరిని అవలంబిస్తే మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి నష్టం తప్పదన్న సంకేతాలు ఆ పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి

# వైఎస్ జగన్ పట్టు కోల్పోతున్నారా...

**కడప - సూర్య వాస్తవం**

పులివెందుల అంటేనే ఒకప్పుడు వైఎస్ కుటుంబానికి అడ్డా అనే మాట రాజకీయాల్లో బలంగా వినిపించేది. వరుస విజయాలతో ఈ నియోజకవర్గం వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత బలమైన కంచు కోటగా నిలిచింది. అయితే రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కాలం మారితే పరిస్థితులు కూడా మారతాయన్న మాట ఇప్పుడు పులివెందులలో స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండటంతో ఇక్కడి రాజకీయ వాతావరణం పూర్తిగా మారుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు గణనీయంగా పెరిగాయి. ఒకప్పుడు జగన్‌తో కలిసి నడిచిన నాయకులే ఇప్పుడు పార్టీకి దూరమవుతున్నారు. గత జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవడం ఈ మార్పులకు ఆరంభంగా మారింది. ఆ తర్వాత దశల వారీగా పలువురు ముఖ్య నేతలు టీడీపీ వైపు చూస్తు న్నారు. బయటకు పెద్దగా హడావుడి లేకపోయినా, చాపకింద నీరు మాదిరిగా టీడీపీ ప్రభావం గ్రామ గ్రామానికీ విస్తరిస్తోందనే అభిప్రాయం వినిపిస్తోంది. ప్రత్యామ్నాయంగా బలమైన పార్టీగా టీడీపీ మాత్రమే కనిపిస్తుండటం కూడా ఈ వలసలకు కారణమని చెబుతున్నారు. ఇతర పార్టీల ప్రభావం పెద్దగా



లేకపోవడంతో అసంతృప్త నేతలు సూటిగా టీడీపీ గూటికే చేరుతున్నారు. ఈ క్రమంలో వేంపల్లి ప్రాంతానికి చెందిన వైసీపీ నేత, జగన్‌కు సన్నిహితుడిగా పేరున్న చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఆయనతో పాటు వందలాది మంది కార్యకర్తలు కూడా సైకిల్ పార్టీ వైపు అడుగులు వేయడం వైసీపీకి షాక్‌లా మారింది. ఒకప్పుడు జగన్ కోసం ప్రాణం ఇస్తామని చెప్పిన నేతలు కూడా పార్టీని వీడటం వైసీపీ పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. ఇదే సమయంలో టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి చేసిన ప్రకటనలు కూడా కీలకంగా మారాయి. కొత్తగా వచ్చే వారికి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎవరినీ బలవంతంగా రప్పించబోమని, కానీ స్వచ్ఛందంగా వస్తే మాత్రం ఆహ్వానిస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో అసంతృప్త వైసీపీ నేతలు టీడీపీ వైపు చూస్తున్నారని రాజకీయ వర్గాలు అంటు న్నాయి. ఇక ఓటు బ్యాంకు విషయం లోనూ మార్పు సంకేతాలు కనిపిస్తు న్నాయని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒకప్పుడు ప్రతి ఇంట్లో వైసీపీ మాట వినిపించేదని, ఇప్పుడు ఆ స్థాయి ఉత్సాహం కనిపించడం లేదని వారు వ్యాఖ్యాని స్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పులివెందులలో సమర్థంగా అమలవుతున్నప్పటికీ, ప్రజల్లో రాజకీయ అభిరుచులు మారుతున్నాయన్న భావన బలపడుతోంది. రాబోయే మునిసిపల్ ఎన్నికల నాటికి ఈ ప్రభావం మరింత స్పష్టంగా బయటపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద వైఎస్ జగన్‌కు బలంగా నిలిచిన పులివెందుల రాజకీయంగా క్రమంగా డైల్యూట్ అవుతోందన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది.

# జనసేన గూటికి సుచరిత

**గుంటూరు - సూర్య వాస్తవం**

ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఆ పార్టీలో ఉన్న చాలామంది నేతలు కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇటీవల ఆ చేరికలు తగ్గుముఖం పట్టాయి. అయితే సంక్రాంతి తర్వాత చాలామంది వైసిపి నేతలు పార్టీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని మహిళా నేతలకు ప్రాధాన్యత తగ్గినట్లు వార్తలు వస్తున్నాయి. అందుకే వారు పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు టాక్ నడుస్తోంది. ముఖ్యంగా గుంటూరు జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి పార్టీకి రాజీనామా చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఆవిర్భావం నుంచి జగన్ వెంట అడుగులు వేస్తున్న చాలామంది నేతలు ఉన్నారు. అటువంటి వారిలో గుంటూరు జిల్లాకు చెందిన మేకతోటి సుచరిత ఒకరు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆమెకు ఎంతగానో ప్రోత్సాహం అందించారు. జడ్పీటిసి సభ్యురాలిగా అవకాశం ఇచ్చారు. 2009లో ఆమె తొలిసారిగా గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. అందుకే ఆయన అకాల

జనసేన



మరణంతో కుమారుడు జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. అయితే ఉప ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మూడోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచేసరికి జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో నాలుగో సారి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు మేకతోటి సుచరిత కొంతకాలంగా పొలిటికల్ గా సైలెంట్ గా ఉన్నారు సుచరిత మొన్నటి ఎన్నికల్లో ప్రత్తిపాడు బదులు తాడికొండ నుంచి పోటీ చేశారు. అది ఎంత మాత్రం ఆమెకు అంగీకారం కాదు. ఎందుకంటే 2009 నుంచి ఆమె ప్రత్తిపాడు నుంచి పోటీ చేస్తూ వచ్చారు. 2019లో అదే నియోజకవర్గంలో నుంచి గెలిచేసరికి జగన్ మంత్రివర్గంలో హోం మంత్రి పదవి అందుకున్నారు. కానీ విస్తరణలో భాగంగా రెండునర ఏళ్ళకే మంత్రి పదవి పోగొట్టుకున్నారు. అయితే తనను మంత్రివర్గం నుంచి తొలగించడం పై అసంతృప్తికి గురయ్యారు. పార్టీకి దూరమవుతారని కూడా ప్రచారం నడిచింది. అయినా సరే పార్టీలో కొనసాగుతూ వచ్చారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెను ప్రత్తిపాడు నుంచి తాడికొండ కు మార్చారు. అప్పట్లో కూడా ఆమె అసంతృప్తికి గురైనట్లు వార్తలు వచ్చాయి. అయితే గత 19 నెలల కాలంలో ఆమె యాక్టివ్ గా మారింది తక్కువ. అయితే వైసీపీలో ఉంటే తనకు రాజకీయ భవిష్యత్తు లేదని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. అందుకే జనసేనలో చేరేందుకు ఆమె సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. సంక్రాంతి తర్వాత ఆమె జనసేన లో చేరడం ఖాయమని టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

## శివాలయంలో విశేష పూజలు



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లింగా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింత కుంటను ధీకర రెడ్డి, నిర్వహకులు మాట్లాడుతూ శివాలయంలో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగు తుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ సమారిటన్ చట్టాలపై అవగాహన





**పులివెందుల - సూర్య వాస్తవం :** రోడ్డు భద్రతా మాసం 2026 అవగాహన కార్యక్రమాలలో భాగంగా గుడ్ సమరిటన్ చట్టాల గురించి జాగృతి పెంచే పోస్టర్లను వివిధ డిపార్ట్మెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ స్టేషన్లు, ఆర్టిసి బస్ స్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద మంచి సమారిటన్ల రక్షణ కోసం ప్రభుత్వ చర్యలను తెలియజేస్తూ అత్యవసర సమయంలో వైద్య సహాయం అందకపోవడంతో 50 శాతం కంటే ఎక్కువ మంది ప్రమాద బాధితులు మరణిస్తున్నారని, వాస్తవానికి చట్టపరమైన జోక్యానికి భయపడి ప్రమాద బాధితులకు సహాయం చేసే ప్రేక్షకులకు చట్టపరమైన రక్షణ కల్పించడానికి గుడ్ సమారిటన్ ఏర్పాటు చేయబడ్డాయని వాటిపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్?స్పెక్టర్ హాజీవలీ, ప్రభుత్వ వైద్య విభాగ సిబ్బంది, ఆర్?టిసి డిపో మేనేజర్ వారి అధీన సిబ్బంది పాల్గొని గుడ్ సమారిటన్ల కోసం ఆపరేటింగ్ విధానాలను తెలియజేస్తూ వాటిని అనుసరించే వారికి ప్రభుత్వం అందించే రూ. 5,000 రివార్డ్ గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్, పులివెందుల పట్టణ ట్రాఫిక్ విభాగ సిబ్బంది, ఆర్టీసీ డిపో మేనేజర్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి నూతన రథ నిర్మాణం





**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణ ప్రాచీనానికి ప్రామాణికంగా కొనియాడపడుతున్న శ్రీ రంగనాథ స్వామి రథోత్సవానికి సంబంధించి నూతన రథ నిర్మాణం కొనసాగుతోందని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానాల చైర్మన్ సుధీకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాదిలో మధ్యరంగంగా కీర్తింపబడుతున్న పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయానికి సంబంధించి ప్రతి ఏటా నిర్వహించే శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవానికి సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో ఆగమ శాస్త్ర పండితుల సూచనలతో ఆధ్యాత్మిక శోభను ప్రతిబింబించే విధంగా ప్రావీణ్యం గల శిల్పులచే రథ నిర్మాణం కొనసాగుతోందని త్వరలోనే అన్ని హంగులు పూర్తి చేసుకుని ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు.

## వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** కడప నగరంలో మహాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని సోమవారం నిర్వ హించిన వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ చూపారు. సింహాద్రిపురం శ్రీ మేధా హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న లాలిత్యా రెడ్డి వేమన పద్య పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో లాలిత్యా రెడ్డికి తృతీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమాలలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, మల్లికార్జున రెడ్డి, చిన్మయ మిషన్ అధ్యక్షులు స్వామీజీ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, వేమన జ్ఞాపికను బహుకరించారు. వేమన పద్యాలలో ప్రతిభ కనపరిచిన లాలిత్యా రెడ్డిని శ్రీ మేధా హై స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అభినందించారు.

# మహాకవి వేమన విశ్వకవి కవితా ఖడ్గ తిక్కన

- వేమన పద్యాలు నేటి సమాజానికి ఎంతో అవసరం
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి





**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేమన కవి, యోగి, సంస్కర్త అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో మహాకవి వేమన 375వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ... మహాకవి వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి అని, ప్రజా కవి అని,విశ్వకవి అని కొనియాడారు. వేమన పద్యాలు సార్వజనీనం,సార్వ ప్రాంతీయం, సార్వకాలీయం అన్నారు. అన్ని కాలాలకు,అన్ని ప్రాంతాలకు, అందరికీ అన్వయిస్తాయన్నారు. వేమన పద్యాలలో ఒక్క సంస్కృత పదము కూడా ఉండదు.ఆయన అచ్చమైన తెలుగు కవి వేమన పద్యాలలో స్థానిక లోకోక్తులు, సామెతలు ఆట వెలది రూపంలో నాట్యం చేస్తాయి. కేవలం మూడు పాదాలలో,మూడు వాక్యాలలో వేమన విశ్వరూపం ప్రదర్శించారు. ఒక్కొక్క పద్యం ఒక్కొక్క బ్రహ్మాస్త్రం.నాటి సమాజంలోని మూఢాచారాల ను,మూఢ విశ్వాసాల ను,అన్యాయాలను,అరాచకాలను,దాబు దర్పాలను, ధాంబికాలను చీల్చి చెండాడిన కవితా ఖడ్గతిక్కన మహాకవి వేమన అని తులసి రెడ్డి కొనియాడారు. ఆయన పద్యాలు నేటి సమాజానికి ఎంతో అవసరం.నేటి సమాజం మతపిచ్చితో, కుల పిచ్చితో, ప్రాంతీయ పిచ్చితో చీలి కలు పేలికలై ఉంది. పశువుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటే,పుష్ప జాతి వేరు పూజ ఒక్కటే,దర్శనంబులారు దైవంబు ఒక్కటే,విశ్వదాభిరామ వినురవేమ అని అన్ని మతాల సారాంశం ఒక్కటే అని చిన్న ఆట వెలది పద్యంలో వేమన చెప్పాడు.కులముగలవారు, గోత్రంబు కలవారు, విద్య చేత విర్ర వీగు వారు,పసిడి కలుగు వాని బానిస కొడుకులు విశ్వదాభిరామ వినురవేమ,కులము లేనివాడు కలిమిచే వెల యును, కలిమిలేని నాడు కులము దిగును, కులము కన్న ఎన్న కలిమి ప్రధానంబు విశ్వదాభిరామ వినురవేమ అన్న ఆటవెలది పద్యాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసేది కులము కాదు, ధనము అని చాటి చెప్పినటువంటి సంఘ సంస్కర్త. అందువల్లనే ఆయన పద్యాలు నేటి సమాజానికి ఎంతో అవసరం. వేమన పద్యాలు ఆదర్శం, అను సరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కీర్తించారు. వేమన జయంతి కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్య దర్శి సుబ్బారెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, పులివెందుల పట్టణ శాఖ అధ్యక్షులు బోనాల ఖాదరవల్లి, పులివెందుల టౌన్ ఉపాధ్యక్షుడు చంద్రబాబు, మైనార్టీ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రాజా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వల్లపు రవి, బద్రీనాథ్, రాఘవయ్య, వేమయ్య, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విబి జి రామ్ జీ చట్టం వద్దు

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే అమలు పరచాలి
- ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ
- కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ములంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి





**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల నియో జకవర్గం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ (నగరి గుట్ట) కాలనీలో పులివెందుల పట్టణ అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ, ఉపాద్యక్షులు చంద్రబాబులతో కలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10శాతం మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమ కూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీరా ్మనించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్, లోకేష్, శ్యామ్ తదితర కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం

# ప్రారంభించిన ఎమ్మెల్యే, డిసిఎంఎస్ ఛైర్మన్







**కర్నూల్ - సూర్య వాస్తవం :** పత్తికొండ మార్కెట్ యార్డ్‌లో నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాయిబ్ ఇతర టిడిపి నాయకులు డిసిఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డీసీఎంస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడం లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని, కందులు సాగు చేసిన రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. కంది పంటకు మద్దతు ధర కల్పించేందుకు వీలుగా నాఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలను ప్రారంభించింది. కందులు క్వింటాలు రూ.8000 కనీసం ధర నిర్ణయించడం జరిగింది. పంటలకు మద్దతు ధర అందేలా, మధ్యవర్తుల దోపిడీ లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఈ కేంద్రాలు పనిచేస్తాయి. పత్తికొండ ప్రాంత రైతుల కష్టానికి తగిన ఫలితం దక్కేలా ఎప్పుడూ పాటుపడతనని ఎమ్మెల్యే శ్యాంబాబు తెలపడం జరిగింది. అనంతరం కే. ఈ. మాదన్న ట్రోఫీతో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఫ్యాపిలీలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేసి, వారి నుండి సలహాలు తీసుకొని వారి సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి రైతుల సమస్యలను తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు.

## జెండర్ రిసోర్స్ సెంటర్‌ని ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఎమ్మార్వో






**పామిడి – సూర్య వాస్తవం :** పామిడి పట్టణం జ్యోతి మండల సమైక్య వారు ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభో త్సవానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, యువనేత గుత్తి,పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ముందుగా జ్యోతి మండల సమాఖ్య వారు గుమ్మనూరు ఈశ్వర్ కి ఘన స్వాగతం పలికారు, జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక పథకాలను మహిళలకు ఇవ్వడం జరిగింది మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించింది అలాగే ఈ రోజున జ్యోతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించి మహిళలకు 635 సంఘాలకు గాను 3247 మందికి 37 కోట్ల 32 లక్షలు రూపాయలు అందించడం జరిగినది అలాగే మహిళలు మాట్లాడుతూ జ్యోతి మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించడం మాకు చాలా సంతోషకరమని మహిళలను ఆదుకునే ప్రభుత్వం అంటే అది ఏకైక ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వమే మహిళలు తెలియజేశారు,అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, గుంతకల్లు శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌కి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు



**కదిరి – సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన విశ్వ కవి యోగి వేమన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు సవితమను కదిరి మున్సిపల్ కౌన్సిలర్లు కట్టారుపల్లిలో కలిశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా కటారుపల్లికి వచ్చిన మంత్రిని కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్,షాన్వాజ్ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకాళమ్మ కుంటేమ్మ జాతర





**పామిడి– సూర్య వాస్తవం:** పామిడి పట్టణం కొండూరు రోడ్డులో వెలసిన అంకాళమ్మ కుంటేమ్మ రథోత్సవం అశేష భక్త జనం సందోహం నడుమ బంగారు రథం ముందుకు సాగింది. డి జె శబ్దాలు, ఉరుములు వాయుధ్యాలు గొరవయ్యల నృత్యాలు, బాణా సంచా వెలుగుల్లో ముందుకు సాగింది. భక్తులు అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి నాగన్న, రాణి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో రాయల్స్ టీం గెలుపు

### - టీం కెప్టెన్ పసుపులేటి గణేష్

**వేంపల్లె – సూర్య వాస్తవం :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేంపల్లె ప్రీమియర్ లీగ్ సీజన్–5 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో స్థానిక గాజులపేట ప్రాంతానికి చెందిన రాయల్స్ టీం గెలుపొందినట్లు ఆ టీం కెప్టెన్ పసుపులేటి గణేష్ వెల్లడించారు. సోమవారం హోరాహోరీగా సాగిన ఈ పోటిల్లో రాయల్స్ టీం, ప్రత్యర్థి టీంపై 19 పరుగుల తేడాతో గెలుపొంది సత్తాచాటింది. కెప్టెన్ పసుపులేటి గణేష్‌తో పాటు టీం సభ్యులు సాయికుమార్, శివ, అరుణ్, రామయ్య, వినోద్‌లను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి బాబు, జయరాములు, నారాయణ, వెంకటరమణ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి– సూర్యవాస్తవం:** పామిడి పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ పక్కన గోడౌన్‌లో ఏపీ మార్క్ ఫెడ్, నా ఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునే ప్రభుత్వం మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియ జేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక్క క్వింటంకి 8000 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని పామిడి మండలశీ మరియు పట్టణాలలో ఉండే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాల్సిందిగా తెలిపారు అనంతరం కంది రైతులు మాట్లాడుతూ ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే



రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి గుంతకల్లు నియోజకవర్గం



శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్‌కి రైతులందరూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుర్రాల సూర్య ప్రతాప్,వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా, డైరెక్టర్లు ,రైతులు అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ, గౌస్ పీరా,ముసలి రెడ్డి, సురేష్ రెడ్డి, చికెన్ శీనా యాదవ్, బొమ్మ మోహన్, కాయల మహేష్, జనసేన ధనుంజయ, బీజేపీ అంజి నాయక్, పూజారి లక్ష్మి దేవి, రామాంజనేయులు నాయక్, చీమల రాము, నాగిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,భాస్కర్ నాయుడు, రాజేష్ నాయక్, రమేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు, పల్లె శ్రీనివాసులు, పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

### - జిల్లా కోసం కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరాహార దీక్షలు




**రాయచోటి–సూర్య వాస్తవం :** ఎన్నికలకు ముందు రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తా నని, ఇతరుల మాటలు నమ్మొద్దని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు మదనపల్లె ను జిల్లా కేంద్రం చేసి రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అమీర్ భాష, బాబా సర్దార్, ఖాదర్ ఖాన్, నరేష్, షబ్బీర్‌లు అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుని రాయచోటి ప్రజలు జీవితంలో మరిచి పోరని వారు చెప్పారు.చంద్రబాబు మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తానని మీ అబ్బాయి మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చడానికి, రాయచోటి ప్రజలకు మీరు ఇచ్చిన హామీ మరిచి, రాయచోటి కేంద్రంగా ఏర్పడిన జిల్లాను ముక్కలు చేసి నామరూపాలు లేకుండా చీకటి జీవో తెచ్చి మాకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుండి మదనపల్లికి తరలించడం వెనుక చిదంబర రహస్యం ఏమిటో, ఆ రహస్యం వెనక ఏ సామాజిక వర్గం దాగి ఉందో చెప్పాలన్నారు.

జిల్లాకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నప్పుడు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, ప్రజాసంఘాల నాయకులను సంప్రదించకుండా జిల్లా కేంద్రం మార్చడం రాజ్యాంగ విరుద్ధంగా చంద్రబాబు వ్యవహరించారని వారు ఆరోపించారు. రాజంపేట కు చెందిన సుండుపల్లె, వీరబల్లి ప్రజలు కడప జిల్లా కేంద్రానికి రాయచోటి మీదుగా పోవాల్సి ఉంటుంది. రాయచోటి ప్రజలు దగ్గరనున్న కడపను కాదని కర్ణాటక



బార్డర్ లో ఉన్న మదనపల్లె కు పోవాల్సి ఉంటుంది మాకు మదనపల్లి వద్దన్నారు. చంద్రబాబు రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. మదనపల్లె ను వేరే జిల్లా చేయండి. అలాగే చక్రా పేట, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి, నంబర్ పూలు కుంట, గాలివీడు, రాయచోటి, పెద్దమండెం, చిన్నమండెం, సంబేపల్లి, సుండుపల్లి, గుర్రంకొండ, కలకడ, కె.వి. పల్లె మండలాలు కలుపుకొని రాయచోటిని ఒక ప్రత్యేక జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించక పోతే జిల్లా కేంద్రం రాయచోటి మదనపల్లికి తరలివెళ్లడానికి సహకరించిన చంద్రబాబు, ఆయన కు సహకరించిన నేతలు చరిత్రహీనులుగా చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. న్యాయ పోరాటం చేయడం కాంగ్రెస్ పార్టీ నేతలకు కొత్త ఏమీ కాదు. కనీస వసతులు లేని ఒక నియోజకవర్గం చోడవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు అన్ని వసతులు ఉన్న రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయకపోతే న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ నేతలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## భారత స్వర్ణ పతక విజేతను సన్మానించిన అధ్యాపక బృందం

**వేంపల్లె – సూర్య వాస్తవం :** మొట్టమొదటి అంత ర్జాతీయ దక్షణ ఏషియన్ గోల్ షాట్ బల్ ఛాంపియన్షిప్ గత నెల డిసెంబర్ నెలలో నేపాల్ వేదికగా జరిగిన విషయం విధితమే. ఇందులో భారతదేశం ఘన విజయం సాధించి స్వర్ణ పతకాన్ని సాధించి భారతీయ కీర్తి ప్రతిష్టను ఇనుమడింప చేసిన విషయం పాఠకులకు తెలుసు ఇందులో వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ రాచవీటి తేజేంద్ర ముఖ్యపాత్ర నిర్వహించి కడప జిల్లా క్రీడా ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో రావడానికి కారణమైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల అధ్యాపక బృందం ప్రిన్సిపాల్ నాగేంద్ర నాయకత్వంలో రాచవీటి



తేజంద్రని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణంగా విద్యార్థులు క్రీడా రంగంలో చూపుతారాని ప్రత్యక్షంగా వ్యాయామ శాఖ అధ్యాపకుడే క్రీడల్లో పాల్గొని భారతదేశ కీర్తి ప్రతిష్టలను సంపా దించడం ఎంతో ఆనందాయకమని ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. కళాశాల అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అధ్యాపక బృంద సంఘ అధ్యక్షులు డాక్టర్ బాలకొండ గంగాధర్ ,కార్యదర్శి డాక్టర్ సుధాకర్, డాక్టర్ మల్లేశ్వరమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ శాఖ మెంబర్ డాక్టర్ మాధవరావు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాగలక్ష్మి దేవి, కిరణ్ మై, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, షఫీవుద్దీన్,రాజారెడ్డి, ప్రసాద్, గంగాద్రి రెడ్డి మొదలగువారు పాల్గొని హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# వయోజన విద్యతో సామాజిక మార్పు సాధ్యం

## - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

**కదిరి– సూర్య వాస్తవం:** సోమవారం రాత్రి కదిరి పట్టణంలోని అడపాల వీధిలో హేమలత నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించి, అభ్యాసకులతో స్నేహ పూర్వకంగా మాట్లాడారు. ప్రతిరోజూ తరగతులకు హాజరై చదువుతోపాటు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను కూడా అవగాహన చేసుకోవాలని, తద్వారా ఎలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చదువు వల్ల ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం పెరుగుతుందని, జీవనంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. అలాగే తమ కుటుంబాలలోని పిల్లలకు కూడా చదువు ప్రాధాన్యతను తెలియజేస్తూ, మంచి భవిష్యత్తు కోసం ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాలంటీ టీచర్‌గా సేవలందిస్తున్న వయోజన విద్యతో సామాజిక మార్పు సాధ్యం హేమలత గౌరవభృతి ఇవ్వాలంటూ అభ్యర్థించగా, కనీసం మూడు నెలలపాటు (మార్చి వరకు) గౌరవభృతి అందించేందుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంత పురం జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, సత్యసాయి జిల్లా నోడల్ ఆఫీసర్ ఈ. జనార్దన్ గౌడ్, వయోజన విద్యా సూపర్వైజర్లు రవీంద్రనాయుడు, రెక్కమను సుధాకర్, స్వచ్ఛ భారత్ ఎంసీఓలు ప్రసాద్, గంగాధర్, టీపీఆర్ఓ సతీష్ కుమార్, సిఎంఎం శివకుమార్, సీఓలు గిరి, కృష్ణమూర్తి, ఆంజనేయులు, ఆర్‌పీ శోభ, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలు పోసి నిప్పంటించిన వ్యక్తి అరెస్టు

**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీస్ ఆదే శాల మేరకు.గుంతకల్లు డీస్పీ ఏ.శ్రీని వాస్ ఆధ్వర్యం లో గుత్తి సిఐ, ఎం.రా మారావు, ఎస్ఐలు కె.సురేష్, డి.అ మీర్ ఖాన్, వారి సిబ్బంది కలిసి 19.01.2026 వ తేదీ ఉదయం 11:30 గంటల సమయంలో గుత్తి రై ల్వేస్టేషన్ దగ్గర, అంబేద్కర్ చిల్డ్రన్స్ పార్కు వద్ద గల ఆంజినే యస్వామి గుడి వద్ద నిందితుడిని అరెస్టు చేశారు.గుత్తి మండలం బేతపల్లి గ్రామం చాకలి శ్రీనివాసులుఏ శీన, వయ స్సు 47 సం,,ఎస్/ఓ రంగన్న,కులం, చాకలి,వృత్తి టైలర్,బీసీ కాలనీ,బే తాపల్లి గ్రామం,గుత్తి మండలం.నేప థ్యం16.01.2026వ తేదీ మధ్యా హ్నం సుమారు 12:00 గంటల సమయంలో ఫిర్యాదు చాకలి రామాంజి నేయులు తొండాబుక్కిని పట్టుకుని తన సమీప బందువైన చాకలి శ్రీనివాసులు ఏ శీన ఎస్/ఓ రంగన్న అ ను అతని ఇంటి వద్దకు పోయి అత ని మీదకు నవ్వులాటకు వేసి నందున ఆవిషయంలో శ్రీనివాసులు కోపంతో రామాంజి నేయు లుతో గొడవ పెట్టుకొని నీఅంతుచూస్తాను, చంపుతా అని చెప్పి, అన్నట్లుగానే రామాంజి నేయులును చంపాలనే ఉద్దే శ్యముతో శ్రీనివాసులు పెట్రోల్ తీసుకొని వచ్చి, అదేరోజు రాత్రి సుమారు 08:0 0 గంటల సమయంలో రామాం జినేయులు ఇంటి వద్దకు పోయి రామాం జినేయులు




ఇంట్లో వున్నాడనుకొని అతని భార్య, పిల్లలపైన, ఇంటిలోపల చల్లి నిప్పు పెట్టడంవల్ల, రామాంజి నేయులు భార్య, కొడుకు తప్పించుకోగా, రామాంజినేయులు కూతురు నాగసముద్రం లక్ష్మి,10 సం,లు అను అమ్మాయి మంటలలో చిక్కుకొని గాయపడి,ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నది. గుంతకల్లు డీస్పీ ఏ.శ్రీనివాస్, గుత్తి సిఐ, ఎం.రామారా వు, ఎస్ఐలు కె.సురేష్, డి.అమీర్ ఖాన్, వారి సిబ్బంది కలిసి అరెస్టులో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

# ప్రయివేట్ ట్రావెల్స్ రెట్టింపు చార్జీల వసూలు

## - 9 బస్‌లపై కేసులు నమోదు చేసి, రూ.1,65 లక్షల ఆపరాధం విధింపు: ఎంవిఐ

**మదనపల్లి – సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లాలో రవాణా శాఖ అధికారులు ప్రయివేట్ ట్రావెల్స్‌పై కొరడా ఝులిపించారు. మదనపల్లి నుండి విజయవాడ, హైదరాబాద్‌కు వెళ్లే ప్రయివేట్ బస్సుల్లో ప్రయాణీకుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించి సోమవారం వేకువ జామున స్థానిక అమ్మచెరువు మిట్టపై తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో 9 బస్సుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్న వారి చెంత రెట్టింపు చార్జీలను నిర్వాహకులు వసూలు చేస్తున్నట్లు మదనపల్లి ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు, యంవిఐ దినేష్ చంద్ర గుర్తించారు. విజయవాడ రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో మదనపల్లె నుండి రాయచోటి, విజయవాడ, హైదరాబాద్, వెళ్లే 9 ప్రైవేట్ ట్రావెల్స్ తో పాటు ఇతర వాహణాలకు ఎంవిఐ దినేష్ చంద్ర మొత్తం కేసులు నమోదు




చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఆపరాధం రూ.1,65 లక్షలు విధించామని తెలిపారు.

# పెన్షనర్స్ భవనంలో యోగివేమన జయంతి

గుత్తి– సూర్య వాస్తవం: గుత్తి పట్టణంలో ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో ప్రెసిడెంట్ అబుబకర్,కో శాధి కారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో యోగివేమన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట యోగివే మన చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు, సెక్రెటరీ రామ్ మోహన్ పూలమాల వేసిని వాళు లర్పించారు. వక్తలు మాట్లాడుతూ.... వేమన ప్రజాకవి,సంఘ సంస్కర్త, విశ్వదాభి రామ వినురవేమ అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగు వారికి సుపరిచితాలు, వేమన సుమారు 1367–1478 మధ్య కాలంలో జీవించాడు. వేమన ఏ కులానికి చెందినవాడు




అనే దానిపై భి న్నాభిప్రాయాలు ఉన్నాయి.సి.పి. బ్రౌన్ ద్వారా 1839లో పుస్తకం రూ పంలో తొలి సారిగా వెలుగులోకి వచ్చాయి. పామరులకు కూడా అర్థ మ య్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించాడు. ఆటవేలాదితో అ ద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువగల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు ఇమి డ్చాడు అని కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబు బకర్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, షైక్షావలి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, లక్ష్మి నారాయణ రెడ్డి, నారాయణ శెట్టి, భీమ లింగ, సుబ్బుర్, విజయ భాస్కర్ రెడ్డి, శామ్యూల్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం?..

- సొల్లాపురం-కౌకుంట్ల రహదారిపై ప్రమాదకర గుంత
- వాహనదారుల గుండెల్లో గుబులు
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్



**కనేకల్– సూర్య వాస్తవం:** కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం––కౌకుంట్ల గ్రామాల మధ్య ప్రయాణించే రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడింది. సొల్లాపురం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ గుంత ఏర్పడడంతో రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన చిన్న కాలువపై ఉన్న రోడ్డు భాగం క్రింద పూర్తిగా కుంగిపోయి, లోపల ఖాళీగా మారింది. బయటకు పెద్దగా కనిపించకపోయినా లోపల భాగం పూర్తిగా దెబ్బతిన్నందున ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.ఈ రహదారి గుండా కనేకల్ నుంచి అనంతపురం వైపు వెళ్లే వాహనాలు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. గుంతను వెంటనే సరిచేయకపోతే రాబోయే రోజుల్లో రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగవచ్చని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను గమనించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంపై అధికారుల నిర్లక్ష్యం అని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానుపోను ప్రజలకు ప్రమాదం సంభవించకముందే తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు, ప్రయాణికులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# కల్లిపేడు-గొట్టిప్రోలులో తాత్కాలిక విద్యుత్ అంతరాయం



**నాయుడుపేట–సూర్య వాస్తవం:** నాయుడుపేట మండలంలోని కల్లిపేడు, గొట్టిప్రోలు గ్రామాల్లో తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నాయుడుపేట మండలం రూరల్ విద్యుత్ శాఖ ఏఈ సి.హెచ్.హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లిపేడు––కాపులూరు మధ్య సాగరమాల రోడ్డులో ఉన్న 132 కేవీ టవర్ లైనును మార్పు చేసే పనులు చేపడుతున్నందున, ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని కొన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు. విద్యుత్ లైన్ పనులు సజావుగా పూర్తి చేయడానికి వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యాశాఖాధికారులు

- స్కూల్ అనుమతికి 45,000

తీసుకుంటుంటే పట్టుకున్నాం: ఏసీబీ డిఎస్పీ



**మదనపల్లె – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో గుర్రంకొండ ఏబీసీ స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రినాయుడు దగ్గర సోమవారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారులు రూ.45వేలు లంచం తీసుకుంటుంటే పట్టు కున్నామని కడప ఏసీబీ డిఎస్పీ సీతారామారావు, సిఐ నాగరాజా తెలిపారు. స్కూల్ అనుమతికి బాధితుడు మదనపల్లి డీవైఈవో కు



ధరఖాస్తు చేశాడని.. ఫైల్‌ను పాస్ చేయడానికి జిల్లా విద్యాశాఖ సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాష అలియాస్ మున్నా, ఆ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రూ.45వేలు లంచం డిమాండ్ చేయడం జరిగిందన్నారు. బాదితుడు లంచం తీసుకొంటూ ఉండగా.. నిందితుల్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని తెలిపారు. కాగా రేపు పూర్తి విచారణ అనంతరం నెల్లూరు ఏసీబీ కోర్టుకు నిందితుల్ని తరలించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. అయితే ఈ కేసులో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడిగా పనిచేస్తున్న కర్నూలుకు చెందిన ఏడి రాజశేఖర్ ఇంట్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించి రికార్డులను పరిశీలిస్తున్నామని చెప్పారు.

# సమానత్వం.. మానవత్వం.. విలువలను
# సమాజానికి అందించిన మహనీయుడు యోగి వేమన




(మొదటిపేజీ తరువాయి)

కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో... సోమవారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా, పండుగ వాతావరణంలో కన్నుల పండువగా విశ్వకవి, ప్రజాకవి యోగివేమన రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు 2026 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కటారపల్లి సమీపంలో ఉన్న గొల్లపల్లి నుంచి కటారుపల్లి యోగివేమన స్మారక కేంద్రం వరకు సాంప్రదాయ చెక్కభజన బృంద కళాకారులు, డప్పు వాయిద్యాలు, "యోగివేమన పద్యాల" ప్లకార్డులతో వందలాది విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులందరూ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. సామాన్యులకు అర్థమయ్యేలా తెలుగు వాడుక భాషలో పద్యాలు బోధిస్తూ, సామాజిక చైతన్యానికి వేమన ఎంతో కృషి చేశారన్నారు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు ఇలా ఒకటేమిటి కనిపించిన ప్రతి సమాజంలోని రుగ్మతులపైనా వేమన కలం ఝుళిపించారన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామంలోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనందకర విషయమన్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**పర్యాటక హబ్‌గా రాయలసీమ**

రాయలసీమ ప్రాంతాన్ని పర్యాటక హక్కుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. చదువు లేనివాడు చచ్చినవాడు... చదువుకున్నవాడు సంజీవుడు...విశ్వదాభిరామ వినురవేమ... అని యోగి వేమన విద్య ప్రాముఖ్యతను ఆనాడే చెప్పారని మంత్రి సవిత గుర్తు చేశారు. వేమన బోధనలను ప్రాధాన్యమిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళలు, కళాకారులకు ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. యోగి వేమన, శ్రీ సత్యసాయి బాబా, శ్రీకృష్ణదేవరాయుల రెండో రాజధాని పెనుకొండ.. ఇలా చారిత్రక ఆనవాళ్లతో రాయలసీమ ఎంతో ప్రఖ్యాతగాంచిందన్నారు. రాయలసీమ పర్యాటకంగా ఎంతో గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం రూ.19 వేల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు కూడా చేసుకుందన్నారు. రాయలసీమను పర్యాటక హబ్ గా మార్చడానికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి పేర్కొన్నారు.



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించిదన్నారు. తెలుగు భాషకు వన్నెతెచ్చిన కవిత్రయం లాంటి ఎందరో కవులు ఉన్నారు. అయితే సామాన్య పౌరులకు, పామరులకు కూడా సులువుగా అర్థమయ్యేలా తెలుగు భాషకు పద్యానికి వన్నెతెచ్చిన మహనీయుడు యోగివేమన". వర్షంలో తడవని మనిషి ఉండడు... వేపన పద్యం తెలియని తెలుగు వారు ఉండరు అని నానుడి." చిన్నచిన్న పదాలతో నిగూఢమైన భావం ఉండేలా వేమన పద్యాలు ఉంటాయి. వేమన ప్రజల విముక్తి కోసం పద్యాలు రాశాడు. సమాజంలోని మూఢనమ్మకాలు, అహంకారం, అసమానతలను ప్రశ్నిస్తూ సూటిగా, ఘాటుగా, నిజాన్ని నిర్భయంగా చెప్పిన యదార్థవాది. సాధనమున పనులు సమకూరు ధరణిలోన అని వేమన చెప్పారు. అయితే కష్టపడి పని చేస్తారో వారికి అన్ని పనులు సమకూరుతాయని ఆనాడే ఆయన కష్టపడే తత్వాన్ని బోధించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వేమన బోధనలను గుర్తుంచుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలి. మన సత్యసాయి జిల్లాలో అనేక ఆధ్యాత్మిక, పుణ్యక్షేత్రాలు, పర్యావరణానికి అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. వీటన్నిటిని ఒక సర్క్యూట్ గా ఏర్పాటు చేసి పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక మేరకు ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. యోగి వేమన జీవ సమాధి పొందిన కటారుపల్లి గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఇతరులు అందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ... సమాజంలో సామాజిక, ఆధ్యాత్మిక, మూఢాచారాలు, కుల మతాలకు అతీతంగా పామరులకు సైతం అర్థమయ్యేలా చైతన్యం కలిగిస్తూ తన పద్యాలతో విశ్వకవిగా మహనీయుడు యోగివేమన. ఇతను ఒక వర్గానికి చెందిన వాడిగా కాకుండా... భోగి నుండి యోగిగా మారి ప్రజాకవిగా స్ఫూర్తిదాయకమైన వెలుతురు ఇచ్చిన వాడిగా అందరి మన్ననలను అందుకున్నారు. సత్యసాయి జిల్లాలో ఉన్న ప్రాంతాలన్ని ఒక టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు కూడా గొప్ప సంకల్పంతో ఉన్నారు.. ఆ దిశగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... శతాబ్దాల క్రిందటే సామాజిక రుగ్మతలను అర్థం చేసుకొని.. తన చిన్న పద్యాలతో ప్రజా చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు యోగివేమన అన్నారు. మూఢనమ్మకాలను సూటిగా ప్రశ్నించేలా... అక్షరాలనే సరాలుగా మార్చి.. సామాన్యుని భాషలో సూటిగా స్పష్టంగా చెప్పిన ప్రజాకవి అని పేర్కొన్నారు. వేమన చూపిన మార్గంలో పయనించి సమాజ నిర్మాణానికి మనమందరం దోహదపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... నేటి ఆర్టిఫిషియల్ యుగంలో కూడా 17వ శతాబ్దిలో పాడిన ఒక మహనీయుని స్మరించుకుంటున్నామంటే యోగివేమన ఎంత గొప్ప ప్రజాకవో మనమందరము గుర్తుంచుకోవాలన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి చిన్న చిన్న పదాలతో సమాజ చైతన్యాన్ని కలిగించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అందరి పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుతున్న మన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంతం, నియోజకవర్గానికి మంచి చేయడానికి అలాగే కటారుపల్లె ,గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తిమ్మమ్మ మర్రిమాను , శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం , పాలపాటిదిన్నె అంజనేయస్వామి ఆలయంను, ప్రశాంతినిలయం , లేపాక్షి ని అనుసంధానం చేసి అన్నింటినీ కలుపుతూ ఇక్కడ ఒక టూరిజం హబ్ ఏర్పాటుకు రూ.6.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. యోగి వేమనకు ప్రాచుర్యం కల్పిస్తూ.. ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నిర్మాణాత్మకంగా అడుగులు వేయడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారి పిలుపుమేరకు టెక్నాలజీని వినియోగించుకుని వేమన పద్యానికి ప్రాచుర్యం కల్పిస్తూ పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేలా ఏఐ యాప్ ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కటారపల్లిని యోగివేమన మండలంగా ప్రకటించేలా కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

**వేమన సమాధి వద్ద ప్రత్యేక నివాళులు**

అంతకుముందు కటారుపల్లిలోని యోగి వేమన సమాధిని మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులతో అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, తదితరులు వేమన సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు.

**ఏషియన్ బుక్ అఫ్ రికార్డు:**

సోమవారం కటారిపల్లిలో నిర్వహించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన జయంతోత్సవాలు 2026 పురస్కరించుకొని.. నిర్వహించిన కార్యక్రమంలో ఒకే వేదిక నుంచి ఒకేసారి వేలాది మంది ఒకే ప్రాంతంలో ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో యోగివేమన పద్యాలు ఆలపించి రికార్డు సృష్టించారు. దీన్ని గుర్తిస్తూ ఏషియన్ బుక్ అఫ్ రికార్డులో యోగివేమనకు స్థానం కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించి ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు అందజేశారు. ఏషియన్ బుక్ అఫ్ రికార్డు సాధించినందుకు ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు.

ఈ వేడుకలలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, డిఆర్డీయే పీడీ, పర్యాటక శాఖ ఇంచార్జి అధికారి నరసయ్య, ఆర్డీఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, రిటైర్డ్ కలెక్టర్ కడపల వెంకట రమణారెడ్డి,తహసిల్దార్ బాబురావు, ఎంపిడిఓ రామకృష్ణ, స్వచ్ఛ్ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, బహుద్దిన్, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తుంగా వేణుగోపాల్, రెడ్డి భాషా చంద్రశేఖర్, హరిప్రసాద్, టిడిపి నాయకులు ప్రసాద్, కేశవరెడ్డి, పాళ్యం రామాంజుల రెడ్డి, బుసనగారి సూర్య, వెంకటరమణారెడ్డి, నాగూరు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, డైమండ్ ఇర్ఫాన్, జయరాం, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్, వెంకటరంగారెడ్డి, ఇలాహి, దాదా పీర్, ఖాసింవలి, శంకర కళాకారులు, సాహితీ అభిమానులు, ప్రజలు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో సిఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర కదిరి సబ్ డివిజన్లోని పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు.



# మంత్రులతో కలిసి దావోస్‌కు సీఎం రేవంత్ రెడ్డి

**- 24 వరకు అక్కడే..**
**- ఆ తర్వాత అమెరికాకు**
**- ఫిబ్రవరి 2న తిరిగి హైదరాబాద్‌కు**

**హైదరాబాద్- సూర్య వాస్తవం :** వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం దావోస్‌కు బయల్దేరి వెళ్లారు. ఆదివారం మేడారం పర్యటనలో పాల్గొన్న సీఎం.. సోమవారం ఉదయమే హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. అనంతరం నేరుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి దావోస్‌కు బయల్దేరి వెళ్లారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు శ్రీధర్?బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పలువురు అధికారులతో కూడిన బృందం ఈ పర్యటనకు వెళ్లింది. సోమవారం నుంచి ఈనెల 23 వరకు డబ్ల్యూఈఎఫ్ సదస్సు కొనసాగనుంది. ఈనెల 24న సీఎం రేవంత్ రెడ్డి అక్కడి నుంచి అమెరికాకు బయల్దేరి వెళ్లనున్నారు. ఈనెల 31 వరకు యూఎస్‌లో ఆయన పర్యటిస్తారు. ఫిబ్రవరి రెండున సీఎం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. కాగా డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 గురించి సీఎం ప్రత్యేక ప్రస్తావించనున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందనే విషయాన్ని ఆయన ఆ సందర్భంగా మరోసారి గుర్తు చేయనున్నారు. గ్లోబల్ ఫార్మాసిటీగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని, దాంతోపాటు నగరంలోని మౌలిక వసతుల గురించి పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ఆయన వివరించనున్నారు. పరిశ్రమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలను ఆయన ఏకరువు పెట్టనున్నారు. దావోస్ గత పర్యటనలో కేవలం ఒప్పందాలకే పరిమితమైన ప్రభుత్వం, ఈసారి వాటికి సంబంధించిన కార్యాచరణపై ప్రత్యేక దృష్టి సారించనుంది. దావోస్? పర్యటన తర్వాత ఎమ్ఓయూల పురోగతిపై టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. తెలంగాణను శరవేగంగా అభివృద్ధి చెందించేందుకు వీలుగా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు భాగాలుగా విభజించిన వైనాన్ని కూడా దావోస్ సదస్సులో సీఎం విశదీకరించనున్నారు. తద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



మరోవైపు వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో ముఖ్యమంత్రి వరస భేటీలు నిర్వహించను న్నారని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

## కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే ఉద్యోగుల కోసం

# ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు

- రెవెన్యూ, సర్వే ఉద్యోగులు మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి
- ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం :** ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ప్రత్యేక చొరవ తీసుకుని అనంతపురం కలెక్టరేట్‌లో రెవెన్యూ, సర్వే శాఖల ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించారు. సోమవారం రెవెన్యూ, సర్వే శాఖల ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపునకు సంబంధించిన ఏర్పాట్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు మెడికల్ చెకప్ చేయించు కున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు కలెక్టరేట్‌లో నిర్వహించే మెడికల్ క్యాంపును రెవెన్యూ, సర్వే ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిత్యం ఎంతో ఒత్తిడితో విధులు నిర్వహిస్తుంటారని, వారి ఆరోగ్యంను జాగ్రత్తగా చూసుకోవాల న్నారు. రెవెన్యూ, సర్వే ఉద్యోగులకు రక్తపరీక్షలు, అన్ని రకాల ఎకో, 3డి ఎకో, థైరాయిడ్, తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రాథమిక స్థాయిలో వచ్చే వ్యాధి నిర్ధారణను స్పెషలిస్ట్ డాక్టర్లలతో చేయించడం జరుగుతుందన్నారు. ఈనెల 20, 21వ తేదీలలో కూడా నిర్వహించే మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులో సోమవారం నాడు రెవెన్యూ క్లినిక్ లకు హాజరైన దాదాపు 200 మందికి పైగా రెవెన్యూ, సర్వే ఉద్యోగులు ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ క్యాంపులో ఆర్డీఓలు, తహసీల్దార్లు, సచివాలయంలో పనిచేసే విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లు, తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, కలెక్టరేట్‌లో పనిచేసే ఆయా సెక్షన్‌ల ఉద్యోగులు, సిబ్బంది, పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్‌ల సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి సమేత

# వీరభద్రస్వామి మహా కుంభ నివేదన

- కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 24వ తేదీ నుండి రెండు రోజులపాటు జరిగే మహా కుంభ నివేదన, స్వామి వారి కళ్యాణం, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీభద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో స్వామి మహా కుంభ నివేదన కరపత్రాలను ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రథ సప్తమి రెండు రోజుల ముందు వీరభద్రస్వామికి మహా కుంభ నివేదన, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 24వ తేదీన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం నిర్వ హించి, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుంద న్నారు. 25వ తేదీన స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు మహా కుంభ నివేదనను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బస వరాజు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు. దర్మిశెట్టి బాబు, వెంకట నారా యణ, సర్వేశ్వరుడు, అల్లం. చిన్న రంగనాయకులు, తోటంశెట్టి హరి, కొంగనపల్లె రవి. సాగర్ బాబు, పెద్ద వీరయ్య, సుబ్రహ్మణ్యం, విజయ్కుమార్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో, పారదర్శకంగా ప్రజలకు రెవెన్యూ సేవలు అందాలి

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్




**కదిరి - సూర్యవాస్తవం:** ప్రజలకు అందించే రెవెన్యూ సేవలు సకాలంలో, పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ హాలులో కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, రీ-సర్వే, జాయింట్ ఎల్పీఎంల అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు చేపట్టనున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీని పక్కగా నిర్వహించా లన్నారు. పౌర సరఫరాల నిత్యవసర వస్తువుల పంపిణీ, దీపం గ్యాస్ పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిజిఆర్ఎస్ ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించి ప్రజలకు నమ్మకం కలిగించేలా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జేసి ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ వివిఎస్ శర్మ, సర్వే శాఖ ఏడి విజయశాంతి, డీఎస్‌హెచ్ వంశీకృష్ణ రెడ్డి, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- పులివెందుల రెవిన్యూ క్లినిక్‌లో బీటెక్ రవి



**పులివెందుల- సూర్యవాస్తవం:** ప్రజల రెవిన్యూ సమ స్యలను వారి ముంగిటనే పరిష్కరించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'రెవిన్యూ క్లినిక్' కార్యక్రమం పులివెందుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొని, ప్రజల నుండి పెద్ద ఎత్తున వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో రెవిన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, అర్హులైన పేదలకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందక, భూముల రీ-సర్వే పేరుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చేలా ఈ రెవిన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. రెవిన్యూ క్లినిక్‌కు వచ్చిన భూ వివాదాలు, మ్యుటేషన్లు, వారసత్వపు హక్కులు, ఇతర భూ సంబంధిత సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి, సాధ్య మైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సేవల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా, పారదర్శకమైన పాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని, సాంకేతిక కారణాలతో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగకూడదని అధి కారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష, పులివెందుల మండల వైస్ ఎంపిపి, ఆర్ తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ సీనియర్ నాయకుడు పుష్పనాథ రెడ్డి, కూటమి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పులివెందుల తహసీల్దార్, మండల రెవిన్యూ సిబ్బందితో పాటు, తదితరులు పాల్గొన్నారు.



## యోగివేమన తెలుగు పద్యాలు

# వింటూ పెరగడం తెలుగు వారికి కలిగిన భాగ్యం

- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** శ్రీ యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యంగా భావించాలని డిఆర్ఓ మధు సూదన్ రావు పేర్కొన్నారు. మదనపల్లి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాకవి, సంఘ సం స్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం,ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ లక్ష్మీపతి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లను డిఆరఒవతీతీఒ మధుసూదన్ రావు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, వారి మాటలు, పద్యాలు వింటూ పెరగడం, భాగ్యంగా భావిస్తామన్నారు. శ్రీ యోగి వేమన పద్యాలు మారుమూల గ్రామాలలోని ప్రజలు రోజువారీ పనులు చేసేటప్పుడు, మేకలను గొర్రెలను మేపే సమయంలో, ఆవులు కడిగేటప్పుడు, పొలానికి వెళ్లేటప్పుడు ఒకరి కొకరు తోడుగా ఒకటిని ఒకరు ఉత్సాహపరిచే పద్యాలను పాడుకుంటూ గడిపే విధంగా యోగి వేమన పద్యాలు ఉంటాయని తెలిపారు. దాదాపు500 సంవత్సరాల పద్యాలు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగ భూషణం, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ లక్ష్మీపతి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు వాసవి అమ్మవారి ఆత్మార్పణ ఉత్సవ కార్యక్రమం

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** మాఘ శుద్ధ విదియ నాడు రాష్ట్ర పండుగగా నిర్వహించే వాసవి అమ్మవారి ఆత్మార్పణలి దినం సందర్భంగా ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ మండలాధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి శ్రీ వాసవి కన్యాపరమేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిం చనున్నారు ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు హాజరు కానున్నారని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు అమ్మవారి భక్తులు హాజరై విజయవంతం చేయాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు కార్యదర్శి సుంకు సురేష్ కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు యువజన సంఘం నాయకులు యాదల వెంకట సుబ్బయ్య మహిళా మండలి అధ్యక్షురాలు ముచ్చర్ల పద్మజ, మాజీ కమిటీ సభ్యులు తదితరులు తెలిపారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# నా మాటలతో ఎవరినీ బాధపెట్టాలనుకోలేదు

## - ఎఆర్. రెహమాన్



**ముంబయి :** తన మాటలతో ఎప్పుడూ ఎవరినీ బాధపెట్టాలని కోరుకోలేదని ప్రముఖ సంగీత దర్శకులు ఎఆర్.రెహమాన్ అన్నారు. బాలీవుడ్‌పై ఓ ఇంటర్వ్యూలో ఎఆర్ రెహమాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి విదితమే.

**అసలేం జరిగిందంటే ...**

రెహమాన్ ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. 'బాలీవుడ్‌లో తమిళ్ లేదా మహారాష్ట్రేతరులపై పక్షపాతం ఉంటుందా' అని యాంకర్ ప్రశ్నించగా.. వ్యక్తిగతంగా తానెప్పుడూ ఎలాంటి వివక్షను ఎదుర్కొలేదని రెహమాన్ తెలిపారు. "ఎనిమిదేళ్లుగా ఇండిస్ట్రీలో 'పవర్ షిఫ్ట్' నెలకొంది. సృజనాత్మకత లేని వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. దీనికి మతపరమైన అంశం ఓ కారణమై ఉండొచ్చు. అది నాకు నేరుగా ఎదురుకాలేదు గానీ.. గుసగుసలు వినిపించాయి. నేను పని కోసం వెతకను. చిత్తశుద్ధి ఉంటే పనే మన వద్దకు వస్తుందని విశ్వసిస్తా" అని రెహమాన్ అన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపడంతో . దీనిపై ఆయన వివరణ ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో ఒకరి ఉద్దేశాలను ఇతరులు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. తన మాటలతో ఎప్పుడూ ఎవరినీ బాధ పెట్టాలని కోరుకోలేదన్నారు. ఈమేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. సంగీతమనేది ఎల్లప్పుడూ దేశ సంస్కృతిని అనుసంధానించేందుకు, వేడుకగా చేసుకునేందుకు, గౌరవించేందుకు ఒక మార్గంగా ఉందని తెలిపారు.

"భారత్ నాకు స్ఫూర్తి. ఈ దేశం నా గురువు, ఇల్లు కూడా. భారతీయుడిగా ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. నా భావాలను స్వేచ్ఛగా ప్రకటించే, భిన్న స్వరాలతో పనిచేసే అవకాశాన్ని ఈ దేశం కల్పించింది. కొన్నిసార్లు ఒకరి ఉద్దేశాలను ఇతరులు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందని తెలుసుకున్నాను. సంగీతం ద్వారా ఉత్తేజపరచడం, గౌరవించడం, సేవ చేయడమే నా లక్ష్యం. ఎప్పుడూ ఎవరికీ బాధ కలిగించాలని కోరుకోలేదు. నా నిజాయతీని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. వేవ్స్ సమిట్‌లో ప్రధాని మోడీ ఎదుట ప్రదర్శించిన 'ఝూలా' సంగీతం నుంచి.. యువ నాగా సంగీతకారులతో కలిసి పనిచేయడం వరకు, దేశంలో మొట్టమొదటి మల్టీకల్చరల్? వర్చువల్ బ్యాండ్‌ను సఅష్టించడం నుంచి.. హాన్స్ జిమ్మర్‌తో కలిసి రామాయణం సినిమాకు సంగీతం అందించడం వరకు.. ప్రతి ప్రయాణం నా లక్ష్యాలను బలపర్చింది" అని ఏఆర్ రెహమాన్ పేర్కొన్నారు.

### 23న విజయ్, సమంతల సినిమా

# 'పోలీసోడు' రీ-రిలీజ్




స్టార్ హీరో విజయ్, టాప్ హీరోయిన్ సమంత జంటగా, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై కలైపులి థాను నిర్మించిన తమిళ చిత్రం 'తెరి' ఘన విజయం సాధించింది. తెలుగులో 'పోలీసోడు' పేరుతో అనువాదమై ప్రేక్షకుల హృదయాలను దోచుకుని సూపర్ హిట్ చిత్రంలా నిలిచింది. ఈ చిత్రం మరోసారి వెండితెరపై సందడి చేయడానికి సిద్ధమైంది. ఈ 'పోలీసోడు'చిత్రం ఈ నెల 23న రీ-రిలీజ్ కానుంది.

ఈ చిత్రాన్ని నైజాం ప్రాంతంలో ప్రముఖ పంపిణీ సంస్థ ఏషియన్ ఫిలిమ్స్ వారు, ఆంధ్రా లో సురేష్ మూవీస్ వారు భారీ స్థాయిలో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే రీ-రిలీజ్ వార్తతో సోషల్ మీడియాలో భారీ స్పందన వస్తుండగా, విజయ్ అభిమానులతో పాటు సినిమా ప్రేమికులు మరోసారి ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్?టైనర్?ను థియేటర్లలో చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

తండ్రి--కూతురు అనుబంధం, పోలీస్ బ్యాక్?డ్రాప్, భావోద్వేగాలు, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్?ను సమపాళ్లలో మేళవించి అట్లీ ఈ 'పోలీసోడు' చిత్రాన్ని రూపొందించారు.

విజయ్ ద్విపాత్రాభినయంలో మెప్పించగా, సమంత పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే మరో హీరోయిన్‌గా అమీ జాక్సన్ నటించారు. ప్రభు, రాధిక శరత్ కుమార్ పాత్రలు కూడా ఈ చిత్రానికి కీలకం. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు, భావోద్వేగ క్షణాలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి.

ఈ చిత్రానికి సంగీతం అందించిన జీవీ ప్రకాష్ కుమార్ పాటలు అప్పట్లో చార్ట్?బస్టర్స్?గా నిలిచాయి. నేపథ్య సంగీతం, సినిమాటోగ్రఫీ, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి. ఈ 'పోలీసోడు' విజయ్?కు తెలుగులో కూడా బలమైన అభిమాన వర్గాన్ని మరింత పెంచింది.

ఇప్పుడు ఆధునిక సాంకేతికతతో మెరుగైన క్వాలిటీతో రీ-రిలీజ్ అవుతున్న ఈ చిత్రం మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్, సమంతల అభిమానులకు ఇది నిజంగా ఒక తీపి వార్త.



# కివీస్‌దే సిరీస్

- భారత్‌లో చారిత్రక వన్డే విజయం
- ఆఖరు వన్డేలో 41 పరుగులతో గెలుపు
- ఛేదనలో కోహ్లి శతక పోరాటం వృథా




కివీస్ కొత్త చరిత్ర సృష్టించింది. భారత్‌లో ఇప్పటివరకు 16 సార్లు పర్యటించినా.. ఒక్కసారీ వన్డే సిరీస్‌విజయం అందుకోని న్యూజిలాండ్. ఇండోర్‌లో చరిత్ర తిరగరాసింది. 2024లో టెస్టు సిరీస్‌ను 3-0 క్వీన్‌స్వీప్‌తో భారత్‌లో చారిత్రక విజయం అందుకున్న కివీస్.. తాజాగా వన్డేల్లోనూ అదే ప్రదర్శన పునరావృతం చేసింది. 2-1తో వన్డే సిరీస్?ను సొంతం చేసుకుంది. క్రికెట్ చరిత్రలో భారత్‌లో ఓ వన్డే సిరీస్ విజయం సాధించటం కివీస్‌కు ఇదే ప్రథమం.

338 పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లి (124) శతకంతో చెలరేగినా.. నితీశ్ కుమార్‌రెడ్డి (53), హర్షిత్ రానా (52) మెరిసినా ఆతిథ్య భారత్‌కు గర్వభంగం తప్పలేదు. కివీస్ పేసర్లు, స్పిన్నర్లు సమిష్టిగా రాణించారు. భారత్‌ను 46 ఓవర్లలో 296 పరుగులకు ఆలౌట్ చేశారు. 41 పరుగుల తేడాతో కివీస్ గెలుపొందింది.

**ఇండోర్ :** సొంతగడ్డపై భారత్‌కు గర్వభంగం. కుర్ర జట్టుతో భారత్‌కు వచ్చిన న్యూజిలాండ్.. అత్యంత బలమైన భారత్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. ఇండోర్ వన్డేలో 41 పరుగుల తేడాతో గెలుపొంది వన్డే సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంది. క్రికెట్ చరిత్రలో భారత్‌లో 16 సార్లు పర్యటించినా వన్డే సిరీస్? విజయం సాధించని న్యూజిలాండ్ 17వ ప్రయత్నంలో ద్వితీయ శ్రేణి జట్టుతో చరిత్రను తిరగరాసింది. 338 పరుగుల ఛేదనలో భారత ఓపెనర్లు రోహిత్ శర్మ (11), శుభ్‌మన్ గిల్ (23) సహా శ్రేయస్ అయ్యర్ (3), కెఎల్ రాహుల్ (1) విఫలమయ్యారు. టాప్‌5 బ్యాటర్లలో నలుగురు తేలిపోవటంతో ఛేదన భారం విరాట్ కోహ్లి (124, 108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు)పై పడింది. నితీశ్ కుమార్ రెడ్డి (53, 57 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), హర్షిత్ రానా (52, 43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్?లు) జతగా విరాట్ కోహ్లి ఆఖరు వరకు పోరాడినా.. టీమ్ ఇండియాకు ఓటమి తప్పలేదు. 46 ఓవర్లలో 296 పరుగులకు భారత్? ఆలౌట్? కాగా.. మరో 24 బంతులు ఉండగానే న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో గెలుపొందింది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 337 పరుగులు చేసింది. డార్లీ మిచెల్? (137, 131 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్?లు), గ్లెన్ ఫిలిప్స్ (106, 88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీలతో కదం తొక్కారు. కివీస్ బ్యాటర్ డార్లీ మిచెల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ నుంచి వన్డే సిరీస్ ట్రోఫీని కివీస్ కెప్టెన్ బ్రాస్‌వెల్ అందుకున్నాడు.

**కోహ్లి పోరాడినా.. :**

ఛేదనలో విరాట్ కోహ్లి (124) పోరాడినా భారత్‌కు ఓటమి తప్పలేదు. పవర్‌ప్లేలో రోహిత్ శర్మ (11), శుభ్‌మన్ గిల్ (23) అవుటైనా.. భారత్ 66 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్(3), కెఎల్ రాహుల్ (1) సైతం నిరాశపరచటంతో భారత్ ఒత్తిడిలో కూరుకుంది. కానీ ఓ ఎండ్‌లో విరాట్ కోహ్లి ఉండటంతో ఆఖరు వరకు రేసులో నిలిచింది. 51 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన కోహ్లి.. 91 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. ఆల్?రౌండర్? నితీశ్ కుమార్ రెడ్డి (53), టెయిలెండర్ హర్షిత్ రానా (52)లు కోహ్లికి చక్కటి సహకారం అందించారు. దీంతో నితీశ్‌తో కలిసి 88 పరుగులు, రానాతో కలిసి 99 పరుగుల భాగస్వామ్యాలు నిర్మించాడు. నితీశ్?, రానా నిష్క్రమణతో మరో ఎండ్? నుంచి సహకారం కరువైంది. సిరాజ్ (0), కుల్‌దీప్ (5), అర్ష్‌దీప్ (4 నాటౌట్) నిరాశపరిచారు. దీంతో 46 ఓవర్లలోనే భారత్ కుప్పకూలింది. న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో అఖండ విజయం అందుకుంది.

**మిచెల్, ఫిలిప్స్ సెంచరీలు :**

టాస్ నెగ్గిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. పేసర్లు మెం`వటంతో పవర్‌ప్లేలో భారత్ పైచేయి సాధించింది. కివీస్ ఓపెనర్లు డెవాన్ కాన్వే (5), హెన్రీ నికోల్స్ (0) ఇన్నింగ్స్ తొలి ఏడు బంతుల్లోనే పెవిలియన్ బాట పట్టారు. దీంతో పవర్‌ప్లేలోన్యూజిలాండ్ వెనుకంజ వేసింది. యంగ్ (30), డార్లీ మిచెల్ (137) మరో వికెట్ పడకుండా జాగ్రత్త వహిం చారు. మూడో వికెట్‌కు ఈ జోడీ 53 పరుగులు జోడించి ఇన్నింగ్స్?ను చక్కదిద్దింది. విల్ యంగ్‌ను రానా సాగనంపటంతో 58/3తో కివీస్ మళ్లీ కష్టాల్లో పడినట్టు అనిపించింది. మిడిల్ ఓవర్లలో డార్లీ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ (106) అద్భుత భాగస్వామ్యం నెలకొల్పారు. భారత స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఈ జోడీ 188 బంతుల్లోనే 219 పరుగులు చేసింది. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 56 బంతుల్లో మిచెల్ అర్ధ సెంచరీ సాధించగా గ్లెన్ ఫిలిప్స్ మూడు ఫోరతో 53 బంతుల్లో ఫిఫ్టీ అందుకున్నాడు. స్పిన్, పేస్ అస్త్రాలు ప్రయోగించినా ఈ జోడీ జోరు తగ్గలేదు. పది ఫోర్లు, రెండు సిక్సర్లతో మిచెల్? ఈ సిరీస్‌లో రెండో సెంచరీ అందుకోగా.. గ్లెన్ ఫిలిప్స్ డెత్? ఓవర్లలో దంచికొట్టాడు. ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్లతో 83 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఈ ఇద్దరు దంచికొట్టగా న్యూజిలాండ్ భారీ స్కోరు సాధించింది. ఆఖర్లో కెప్టెన్ మైకల్ బ్రాస్‌వెల్ (28 నాటౌట్) మూడు సిక్స్?లు,ఓ ఫోర్‌తో అలరించాడు. న్యూజిలాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 337 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (3/63), హర్షిత్ రానా (3/84) మూడేసి వికెట్లు పడగొట్టారు.